## ఘనంగా వనమహోత్సవం

**విశాలాంధ్ర-భోగాపురం:** పచ్చదనం పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవం లో భాగంగా భోగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో, సుందరపేట గ్రామం 'ఎండు బంద' వద్ద మొక్కలు నాటే కార్యక్రమం ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు పాల్గొని మొక్కలు నాటారు. హరితాంధ్ర లక్ష్య సాధనకు అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తీ చేసే విధంగా మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తిచేసేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, అటవీ శాఖ లతో పటు అన్ని శాఖల సమన్వయంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్, ఎంపిడిఓ అప్పలనాయుడు, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్ల పెంపకం మన జీవన విధానంలో భాగం కావాలి

### వనమహోత్సవంలో మంత్రి కొండపల్లి పిలుపు

**విశాలాంధ్ర-డెంకాడ:** జిల్లాలో అటవీ విస్తీర్ణం అతి తక్కువగా 6 శాతం మాత్రమే వుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 50 శాతం పచ్చదనం తీసుకురావాలంటే జిల్లాలో ప్రతి రోజూ మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగాల్సి వుందని రాష్ట్ర చిన్నపరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాలను కేవలం ప్రభుత్వ స్థలాలకే పరిమితం చేయకుండా ఇళ్ల కాలనీలు, ఖాళీ స్థలాలు, ఇళ్ల వద్ద మొక్కలు నాటడం ద్వారా సామాజిక అటవీ విస్తీర్ణం పెంచుకోవలసి వుందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో ప్రతి ఏటా జిల్లాలో కనీసం 2 నుంచి 3శాతం పచ్చదనాన్ని పెంచేలా లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని చేరుకునేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో మొక్కలు నాటే సమయంలో ప్రజలకు నిత్యజీవితంలో ఉపయోగపడే మొక్కలనే నాటాలని సూచించారు. జిల్లా స్థాయి వనమహొత్సవం అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డెంకాడ మండలం బేతనాపల్లి వద్ద వున్న నగరవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు తదితరులు వేప, నేరేడు, మామిడి, మద్ది, కానుగ తదితర రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ చెట్లను తొలగించేటపుడు అంతే సంఖ్యలో నాటగలిగితే కొంతైనా పర్యవర ణానికి మేలు చేయగలమన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గాన్ని హరిత ప్రాంతంగా రూపొందిం చుకోవలసి వుందన్నారు. యీ ప్రాంతంలో పచ్చదనం సంతృప్తికరంగానే వున్నప్పటికీ మరింతగా పెంచుకోవలసి వుందన్నారు. కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ తాటిచెట్ల వల్ల పిడుగుల బారి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడవచ్చుని అందువల్ల వాటిని తొలగించకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలిచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో విచ్చలవిడిగా తాటిచెట్లు నరికివేయకుండా చర్యలు చేపడుతున్నామని, ఈ మేరకు అన్ని మండలాల తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేశామన్నారు. జిల్లాలో ఈ ఒక్కరోజే లక్ష మొక్కలు నాటుతున్నామని, దీంతో పాటు సంవత్సరం పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడానికి మరో 7 లక్షల మొక్కలు సిద్ధంగా వుంచా మన్నారు. భూమిని, పర్యావరణాన్ని వినియోగిస్తున్న ప్రతి ఒక్కరిపై వాటిని పరిరక్షించే బాధ్యత కూడా వుంటుందని నెల్లిమర్ల నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ బూర్లె శ్రీధర్ అన్నారు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కర్రోతు బంగార్రాజు, జనసేన నాయకురాలు పాలవలస యశస్విని , జిల్లా ఉద్యానవన అధికారి జమదగ్ని, ఎమ్మార్వో వి పద్మావతి ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు నెల్లిమర్ల నియోజకవర్గంలోని వివిధ మండలస్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మర్రివలస, గుణుపూరుపేట జిల్లాపరిషత్ హైస్కూళ్ల స్కౌట్, గైడ్ విద్యార్థులు వనమహొత్సవంలో పాల్గొంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### నేడు ఫించను మొత్తాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ అంబేద్కర్

**విశాలాంధ్ర-విజయనగరం:** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబరు నెల ఫించను మొత్తాలను సామాజిక ఫించన్ లబ్దిదారులకు శనివారం ఇళ్ల వద్దనే అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. సెప్టెంబరు నెలలో 15 విభాగాలకు చెందిన 2,79,361 మంది ఫించనుదారులకు రూ.116.32 కోట్లను ఫించను మొత్తంగా అందించేందుకు శుక్రవారంనాడే ఆయా బ్యాంకుల నుంచి నగదు విడిపించి ఫించను పంపిణీచేసే అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1వ తేదీ ఆదివారం వచ్చినందున ఒకరోజు ముందుగానే ఆగష్టు 31న ఫించనుదారులకు ఫించను మొత్తాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవరైనా ఆరోజు అందుబాటులో లేనట్లయితే సెప్టెంబరు 2వ తేదీన అందజేస్తారని పేర్కొన్నారు.

### పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎస్పీ వకుల్ జిందల్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయం లో "పోలీసు వెల్ఫేర్ డేనిర్వహించి, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది నుండి వచ్చిన విజ్ఞాపనల్లో సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్య సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలను నిలిపి వేయాలని కోరుతూ వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఎ.వి.లీలారావు పాల్గొన్నారు.

### జెసిబి తో చెత్తాచెదారం తొలగింపు చర్యలు

#### విశాలాంధ్ర వార్తకు స్పందించిన కమిషనర్

దుర్గంధంపై చర్య తీసుకోండి సారు...!

**విశాలాంధ్ర-రాజాం:** రాజాం మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో ఉన్న దేవి శ్రీదేవి కళ్యాణ మండపానికి గోపాల పురం రోడ్డు వైపు వెళ్లే త్రోవలో విపరీతమైన చెత్తాచెదారాలతో నిండి దుర్గంధభరితంగా తయారైన పరిస్థితిపై విశాలాంధ్ర దినపత్రికలో గతకొద్ది రోజుల క్రితం దుర్గంధంపై చర్యలు తీసుకోండి సారు...! అనే వార్త ప్రచురించడంతో రాజాం మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు స్పందించి సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్ కు వెంటనే అక్కడ దుర్గంధ భరితాన్ని, చెత్తాచెదారాన్ని తొలగించి దుర్గంధ భరితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఈరోజు జెసిబి తో అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ జల్లించి తగు చర్యలు తీసుకున్నారు. సానిటరీ సెక్రటరీ భాను, సానిటరీ సూపర్వైజర్ జయరాజ్, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కలవచర్ల పాఠశాలను, బాలుర వసతిగృహాన్ని సందర్శించిన కేసలి అప్పారావు

**విశాలాంధ్ర-గుర్ల:** మండలంలో కలవచర్ల ఉన్నత పాఠశాలను మరియు బాలుర వసతి గృహాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సందర్శించారు. వసతి గృహంలో మౌలిక వసతులు, సదుపాయాలు పూర్తి స్థాయిలో లేకపోవడం పై ఆరా తీశారు. స్నానపు గదులు,మరుగుదొడ్లు ,నీటి సరఫరా విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసి తొందరలోనే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహం రిపేర్లు గురుంచి జిల్లా స్థాయి అధికారులు కు తెలియజేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విలువులు తో కూడుకున్న విద్యను అందించాలనీ మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి యాళ్ల నాగరాజు చైల్డ్ లైన్ సిబ్బంది మీనా కుమారి పాల్గొన్నారు.

### ఘనంగా వనమహొత్సవం ప్రారంభం

**విశాలాంధ్ర-జామి:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులుమేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో వన మహొత్సవాన్ని శుక్రవారం అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగానిర్వహించారు. మండలంలోని 25 పంచాయతీలకు ముందుగానే ఉపాధి హామీ అధికారులు మొక్కలను తరలించారు. ఉదయం అన్ని పంచాయతీల పరిదిలోని సచివాలయాలు, చెరువుగట్లు, పాఠశాల ఆవరణలు వంటి ప్రదేశాలలో మొక్కలు నాటారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలతోపాటు సచివాలయాల సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిపి ఎస్.అరుణ, గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఎంపిడివో ఎం. సతీష్, పిఆర్‌డి శ్రీదేవి, ఎంఇవో జయశ్రీ, వెలుగు ఎపిఎం మధుమహేష్, ఉపాధి హామీ ఎపివో కిరణ్మయితోపాటు మాజీ జెడ్‌పిటిసి బండారు పెదబాబు, పాఠశాల చైర్మన్ కొత్తలి శ్రీను,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

#### బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు



**విశాలాంధ్ర-రామభద్రపురం:** గ్రామాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు కమిటీ సభ్యులు తప్పని సరిగా ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. జులై 7న వినాయక ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యులందరూ గ్రామాలలో శాంతియుతంగా మెలిగి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు పొందవచ్చని అన్నారు. గ్రామాల్లో ఉత్సవాల సందర్భంగా ఘర్షణలు పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కొట్టక్కి వద్ద గంజాయి నియంత్రణ కొరకు ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే యువత మత్తు పదార్థాలకు చూడాలవాటులకు దూరంగా ఉండాలని కోరారు. అలాగే మండల కేంద్రంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నారాయణరావు స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణా పర్యావరణాన్ని కాపాడదాం

### ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**విశాలాంధ్ర-లక్కవరపుకోట:** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏపీ ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి అంటే ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లకు ఇరువైపులా, వ్యవసాయ భూముల్లో, చెరువు, కోనేరు, గట్ల మీద మొక్కలు నాటి వృక్షజాతిని నీరు పోసి వృక్షాలుగా సంపాదించి వలసిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. వృక్షాలు వలన కాలుష్యం నియంత్రణకు అవకాశం ఉందని అంతేకాకుండా మంచి నీడని ఇస్తుందని ఆహ్లాదకరమైన వాతావరణం కలుగుతుందని, వీటి వలన వర్షాలు అధికముగా కురిసి పంటపల సాయలు లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఈ వనమహొత్సవ కార్యక్రమానికి పల్నాడు జిల్లా నరసరావుపేట లో శ్రీకారం చుట్టారని తెలిపారు. తామరపల్లి గ్రామంలో తహసిల్దార్ డీఎంజీఎన్ ప్రసాదరావు వనమహోత్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లా రామకృష్ణ, పుట్టా శ్రీనివాసరావు, సర్పంచ్ కర్రు పార్వతి, పుట్టా శ్రీనివాసరావు, తామరపల్లి సర్పంచ్ ముచ్చి భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి : ఎమ్మెల్యే బేబి నాయన

**బొబ్బిలి :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన హరిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా పట్టణం రాణీ మల్లమ్మదేవి పార్కు గట్టు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులు తో వనం మనం కార్యక్రమం పై పలు శాఖలకు చెందిన అధికారులతో మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణం రాణి మల్లమ్మ దేవి పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకేరంగారావు(బేబినాయన) పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, తహశీల్దార్ ఎం శ్రీను, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి, కౌన్సిల్ సభ్యులు మరిపి తిరుపతి నాయుడు, మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొల్ల గని రమాదేవి,కౌన్సిల్ సభ్యులు వెలగడ హైమావతి, టిడిపి కాకల వెంకటరావు, రెడ్డి సత్యం , ఏగిరెడ్డి మధుసూదన్ రావు, మైపూడి నూకరాజు, బూర్లి వెంకటరమణ , అటవీశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతరం బలిజిపేట రోడ్డులో వాటర్ ట్యాంక్ జంక్షన్ వద్ద వాటర్ పైపులైను లీకేజ్ అవుతున్నందున మున్సిపల్ అధికారులు చేపట్టిన మరమ్మత్తులు పనులను కూటమి ఎమ్మెల్యే బేబీ నాయన పరిశీలన చేసి పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

### కాలుష్య కారణాలను విశ్లేషించండి

#### కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**విశాలాంధ్ర-విజయనగరం:** ల్లా కేంద్రంలో వాయు కాలుష్యానికి కారణాలను విశ్లేషించి, నియంత్రణకు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం అమలుపై తమ ఛాంబర్‌లో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న నగరాల జాబితాలో విజయనగరం కూడా ఉండటానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వాయు కాలుష్యం ఎక్కువగా నమోదు అవుతుండటానికి మూల కారణాలను కనుగొనాలని సూచించారు. కాలుష్య కారణాలను గుర్తిస్తే, దాని నివారణ సులువు అవుతుందని, ఆ దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా వాయు కాలుష్యాన్ని నమోదు చేసే పరికరాల ప్రదేశాలను మార్చి, రీడింగ్‌లను నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన రీడింగులను విశ్లేషించాలన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం క్రింద ఇంతవరకు సుమారు రూ.4.5కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల వచ్చిన ఫలితాలను గమనించాలన్నారు. ఈ ఏడాది సుమారు రూ.2.65 కోట్ల ఖర్చుతో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసు కోవడానికి తగిన ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. వాహన కాలుష్య తనిఖీ ముమ్మరం చేయాలన్నారు. విద్యుత్ వాహనాలను వినియోగాన్ని ప్రోత్సహించాలని, దీనికోసం ఛార్జింగ్ పాయింట్లను ఎక్కువగాఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని పెట్రోలు బంకులన్నిటినీ తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పొల్యూషన్ ఇంజనీర్ సరిత, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, డిఎస్ఓ మధుసూదనరావు, మున్సిపల్, పోలీస్, పరిశ్రమలు తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

### రెల్లివలసలో పొలంబడి

**విశాలాంధ్ర-పూసపాటిరేగ:** రెల్లి వలస రైతు సేవా కేంద్రం పరిధిలో శుక్రవారం ఇండి గ్యాప్ పొలంబడి నిర్వహించారు. వ్యవసాయానికి సంబం ధించిన వరి పంటలో మెలుకువలు తెలియజేయడం జరిగింది. రైతులు పంట సాగులో ఎరువులు, రసాయన పురుగు మందులు వినియోగం తగ్గిం చమని చెప్పారు. వరిలో వివిధ రకాల నూతన పద్ధతులను అవలంబించాలని వరి కాలిబాటలు ప్రతి రైతు తీసుకోవాలని తెలియజేశారు. ఇటువంటి సభలు ప్రతివారం కూడా 14 వారాలు వరి పంట కోత వరకు నిర్వహిస్తాం అని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డా తేజేశ్వర రావు, మండల వ్యవసాయ అధికారి. నీలిమ, ఎఫ్.పీ.ఓ ప్రభాకర్, విఏఏ బి అనిత, రైతులు హాజరయ్యారు.

### అర్హులకే ఉచిత ఇసుక అక్రమార్గాలలో తరలిస్తే కఠిన చర్యలు :తహాశీల్దార్ శ్రీను

**విశాలాంధ్ర-బొబ్బిలి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక నిజమైన లబ్ధిదారులకే అందాలని ఉద్దేశంతో అర్హులైన ఉచిత ఇసుక లబ్ధిదారులకే అందజేయడానికి తహశీల్దార్ ఎం శ్రీను శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఇసుక రవాణాకు సంబంధించిన పలు పత్రాలను పలువురు నుండి పరిశీలన చేశారు పత్రాలలో లోపాలు ఉండటంతో తాసిల్దార్ శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాసిల్దార్ కార్యాలయం వద్ద వందల సంఖ్యలో ఉన్న ఇసుక అక్రమ రవాణా దారులు భయంతో ఖాళీ చేసి వెళ్లిపోయారు. విజయనగరం జిల్లాకి చెందిన ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులు ఇంటి ప్లాన్ తో పాటు ఆధార్ కార్డు , రవాణా చేయడానికి వాహన అనుమతి పత్రాలతో ఇసుక బుకింగ్ కౌంటర్ వద్దకు రావాలని, ప్రస్తుతం దక్కర్లకు మినీ లారీలకు ఇసుక పంపిణీ చేస్తున్నామని 14 టైర్ లారీలకు ప్రస్తుతం బుకింగ్ చేయడం లేదని గ్రోత్ సెంటర్ వద్ద ఇసుక నిలవ ప్రాంతంలో రవాణా చేయడానికి రహదారి సక్రంగా లేదని మరమ్మత్తులు చేపట్టిన వెంటనే 14 టైర్లు లారీలకు ఇసుక బుకింగ్ ఇస్తామని ఆయన తెలిపారు.

### విద్యుత్ స్మార్ట్ మీటర్‌కు రెడీనా !

**విశాలాంధ్ర-భోగాపురం :** విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల ముప్పు ముంచుకొచ్చింది. విద్యుత్ వినియోగదారులారా తొందర్లోనే స్మార్ట్ మీటర్ రీఛార్జ్ చేసుకోవడానికి రెడీగా ఉండండి. మండలంలో మొదటి విద్యుత్ స్మార్ట్ మీటర్ ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎ.ఇ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో భోగాపురం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ స్మార్ట్ మీటర్ ను తొలుత ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసి తర్వాత గృహాలకు ఏర్పాటు చేస్తారు. సెల్ ఫోన్ తరహాలో స్మార్ట్ మీటర్ కు కూడా రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది ఎప్పటికప్పుడు ఇంకా ఎంత బ్యాలెన్స్ ఉందో, విద్యుత్ రోజు వారి ఎంత ఖర్చవుతుందో అవగాహన చేసుకుని ముందుగా రీచార్జ్ చేసుకుంటూనే విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ టెక్నాలజీ పై ఏమాత్రం అవగాహన లేకపోయినా చీకట్లో గడపాల్సిందే. దీనివల్ల మన ఇంట్లో వాడే విద్యుత్ కు ముందుగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. దీనిపై ప్రజా సంఘాలు, విద్యుత్ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ప్రభుత్వం వీటిని ఉపసంహరించాలని లేనిపక్షంలో ప్రజాగ్రహం చదివి చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## మత్స్యకారులకు తప్పిన ముప్పు!



**విశాలాంధ్ర-వంగర:** మడ్డువలస డ్యాంలో నలుగురు మత్స్యకారులకు పెనుముప్పు తప్పింది. మడ్డువలస డ్యాంలో గుర్రపు డెక్కమధ్య కొన్ని గంటలు కొట్టుమిట్టాడారు. చివరకు అధికారుల సహాయ సహకారంతో ప్రాణాలతో బయట పడ్డారు. నీటి పారుదల శాఖాకారులు సకాలంలో స్పందించిటం రెగ్యులేటర్ లోని నాలుగు గేట్లు ఎత్తించి జలాశయంలో ఉన్న గుర్రపు డెక్కను 4 గంటలు వరకూ బయటనీటి ద్వారా విడుదల చేయటంతో చేపలు వేటకు వెళ్లిన మత్స్య కారులు ప్రాణాలులుతో బయటపడ్డారు. మత్స్య కారులు గుర్రపు డెక్క మధ్య సుమారుగా 12.30 గంటలు కొట్టు మిట్టుడుతూ చివరకు సాయం కాలం 4 గంటలకు బతికి బయటపడ్డారు. ముందుగా వారు వడ్డుకు చేరేందుకు కొన్ని గంటలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.చేసింది లేక దిక్కుతోచని స్థితిలో డ్యాంలోబోట్లను చుట్టి ముట్టిన గుర్రపు డెక్క మధ్యన ఇరుక్కొని భయానక వాతావరణం కొన్ని గంటలు ప్రాణాలను అరచేతులో పెట్టుకొని కొట్టు మిట్టాడారు. మండలంలో మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన మత్స్యకారులు సూరుమల్ల రాజు, సూరుమల్లశ్రీనువాస రావు, సురుమాళ్ల చిన్న,గుంట్రెడ్డి.పోలి లు చేపలవేటకు బోట్లు తో వేకువున 3.50 గంటల సమయంలో మడ్డు వలస డ్యాంలోకి వేటకువెళ్లారు. వేటకు వెల్లి న కొంతసమయానికి ఇటీవల కురుస్తున్న వర్షాలకు డ్యాంలో నీటి మట్టం పెరగటం, ఈ నీటితో మీద నున్నటువంటి గుర్రపు డెక్క విపరీతంగా చేరుకొంది. డ్యాంలో లో చేరుకొన్న గుర్రపు డెక్క, ఈ వేటకు బోట్లులో ఎక్కడెక్కడో ఉన్నటువంటి గుర్రపు డెక్క అంతారెగ్యులేటర్ వద్ద కు, సమీపాన చుట్టు పక్కల చాలా వరకూ పూర్తిగా ఆవరించింది. రెగ్యులేటర్ లో కొంతదూరంలో ఉన్నటువంటి ఈ నలుగురు మత్స్య కారుల బోట్లు ను పూర్తిగా చుట్టిముట్టటంతో వీరున్న రెండుచేపలు బోట్లు తో పూర్తిగా ఎటూ కథలలేని పరిస్థితిలో ప్రమాదంలో చుక్కుకు పోయారు. వీరు ఆ గుర్రపు డెక్కమధ్యలో నుండి ఎటూ కదల లేకపోయినప్రమాద పరిస్థితిలో కొన్నిగంటలు కొట్టు మిట్టడుతూ భయానక వాతావరణం లో పడి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో బెంబేలెత్తుకు పోయారు.ఈ విషయం వారు శుక్రవారం ఉదయం 8 గంటలకు వారి కుటుంబసభ్యులకు, గ్రామ సర్పంచ్,పొలిరెడ్డి రమేశ్, గ్రామపెద్దలకు విషయాన్ని చేరవేశారు .దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయానక వాతావరణంలో హుటా హుటిన ఆసమీ పానికి చేరుకొని ఆందోళన చెందుతూ డ్యాంలో ఉన్నటువంటి వారికోసంఎదురు చూస్తున్నారు.సర్పంచ్ పొలిరెడ్డిరమేష్ తదితర గ్రామపెద్ద ఇచ్చిన సమాచారం మేరకు వెనువెం టనే ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అర్జున్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు కె.నితిన్,జీ. అనీల్ ,పోలీసులు ఎస్ ఐ షేక్ శంకర్, పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది డిటీలు బీ.సుందర రావు,ఈశ్వర రావు, ఎం ఆర్ ఐ మురళీ తదితర అధికారులు హుటాహుటిన డ్యాం లోగల మత్స్యకారులు ఇరుక్కొన్న రెగ్యులేటర్ వద్ద కు చేరు కొన్నారు. పరిస్థితిని చూసి వెంటనే రెగ్యులేటర్ లోని నాలుగు గేట్లు ఎత్తివేయించారు. దీంతో 4 గంటలు వరకూ 12 గంటల నుంచి సాయంకాలం 4 గంటలు వరకూ నాలుగు గేట్లు ద్వారా బయటకు గుర్రపుడెక్క తో సహా నీటిని విడుదల చేసిన అనంతరం గుర్రపు డెక్కలో ఇరుక్కుపోయిన మత్స్య కారులు సుమారు 12.30 గంటలు తదుపరి ఒడ్డుకు చేరు కోవటంతో మత్స్యకార కుటుంబ సభ్యులు, ప్రాజెక్టు,రెవెన్యూ,పోలీసు అధికారులు ఊపిరి పిల్చుకొన్నారు.

### క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత క్వారీ యాజమాన్యాలదే

#### జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ సూచన

**విశాలాంధ్ర-వేపాడ:** క్వారీలు ఏర్పాటుపై నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించే బాధ్యత క్వారీ యజమానులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు కొలికపాలెం వద్ద శుక్రవారం జిల్లా పొల్యూషన్ బోర్డ్ ఈ సరిత సారథ్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో గ్రామస్తులు ప్రజల నుండి వచ్చిన సమస్యలను యజమానులు పరిష్కరించే బాధ్యతతీసుకోవాలన్నారు. అలా కానీ ఎడల క్వారీల నిర్వహణపై చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. మండలంలోని వీలుపర్తి పంచాయతీ పెదదుంగాడ రెవిన్యూలోని సర్వేనెంబర్ 7లో గల రాతిమెట్టపై 2 హెక్టార్లలో రోడ్డు మెటల్ సంవత్సరానికి 7,500 క్యూబిక్ మీటర్లు తవ్వకానికి సంబంధించి వావిలపాడు గ్రామానికి చెందిన గండి సన్యాసినాయుడు పేరున క్వారీ అనుమతులు మంజూరుపై శుక్రవారం జేసీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వీలుపర్తి పెద్దంగాడ, వావిలపాడు,గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు గ్రామస్తులు గిరిజన నాయకులు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ప్రజా సేకరణలో యజమానులు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని గిరిజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నష్టం లేకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతోపాటు రహదారులు, వైద్య తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు చేయడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన జేసి మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన సమస్యలపై యజమానులు తక్షణమే స్పందించి పనులు చేపట్టాలని సూచించారు. యాజమాని తరపున ప్రతినిధి మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రహదారి అభివృద్ధితో పాటు వాటర్ ప్లాంట్ ఏర్పాటు, స్థానికులకు ఉపాధి కల్పన,వైద్య, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను చేపట్టగలమని భరోసా ఇచ్చారు. దీనిపై స్పందించిన స్థానికులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా క్వారీలు నిర్వహించుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు కార్యక్రమంలో మండల ఇన్చార్జి తహసిల్దార్ సన్యాసినాయుడు, మైనింగ్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శృంగవరపుకోట రూరల్ సీ.ఐ రవికుమార్ సారధ్యంలో వరంపూడి ఎస్సై కే. రాజేష్ ఏ విధమైన అసంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

### జిల్లాకు ప్రత్యేక అధికారిగా వినయ్‌చంద్ నియామకం

**విశాలాంధ్ర-విజయనగరం:** జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాకు యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్ ను నియమించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర
పే 2
# విజయనగరం
శనివారం 31, ఆగస్టు 2024

## కలువ పూల కోసం దిగి వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-శృంగవరపుకోట:** కలువ పూల కోసం చెరువులో దిగి సోమయాజుల రమణ(48) అనే వ్యక్తి మృతి చెందాడని సీఐ వివిఎన్ మూర్తి తెలిపారు సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మనసు విధికి చెందిన సోమాదుల రమణ అనే వ్యక్తి శుక్రవారం వరలక్ష్మీ వ్రతానికి కల్వ పువ్వులు అమ్మడం కోసమని మొనసభ వీధి చివరలో ఉన్న జగన్నాథ్ చెరువులో దిగి ఊపులో చిక్కుకుపోయి మరణించాడని రమణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం వెతకగా చెరువు గట్టుపై అతని బట్టలు కనిపించాయని కొద్దిసేపటికి రమణ మృతదేహం కూడా చెరువులో తేలియాడిందని కుటుంబ జీవనోపాధి కోసం చెరువులో దిగి మరణించాడని మృతుని సోదరుడు సమాధుల సూరిబాబు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ పివి రమణ కేసు నమోదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## యుపిఎస్ నీ వ్యతిరేకిస్తూ నిరసన

**విశాలాంధ్ర-శృంగవరపుకోట :** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ శృంగ వరపుకోట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్‌ను ఎట్టి పరిస్థితిలో అంగీకరించేది లేదని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. యుపిఎస్ వద్దు -ఓపిఎస్ ముద్దు అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమం లో యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి జివి రమణ,జిల్లా కార్య వర్గ సభ్యులు గూనూరు వెంకట రావు, మండల ప్రధాకార్యదర్శి ఏ శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు లక్ష్మి, సీనియర్ నాయకులు అర్జున, సీపీఎస్ ఉపాధ్యాయులు భద్రావతి జి గణేష్ నాయుడు పీజీఏ నాయుడు పీఎన్ మూర్తి వైభాస్కరరావు అలాగే ఎంటిఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడికి సమాన హక్కులు : తహసీల్దార్ సురేష్

**విశాలాంధ్ర-భోగాపురం :** భారత రాజ్యాంగం ప్రక్రారం ప్రతీ పౌరుడికి సమాన హక్కులు ఉంటాయని తహసీల్దార్ ఎం. సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని హరిజన కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో దళిత, గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో అధికారులు హాజరై దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పయ్యమ్మ, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎస్.ఐ సూర్య కుమారి ఇంచార్జి ఇ.ఒ సురేష్, ఆర్ ఐ కిశోర్, విఆర్ఒ రామునాయుడు పాల్గొన్నారు.

## వాహన ఫైనాన్సింగ్ పై యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

**విశాలాంధ్ర-విజయనగరం:** టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం , టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్విస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. దేశవ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను పెంపొందించడం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకున్నామని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా టయోటా వాహనాన్ని గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ మంది కస్టమర్‌లకు చేరువ చేయడం తమ లక్ష్యం" అని అన్నారు.

## తోటపల్లి నీటి విడుదలకై రామ మల్లిక్ నాయుడు ఆరా

**విశాలాంధ్ర-చీపురుపల్లి :** చీపురుపల్లి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఈరోజు అధికారులు, నాయకులతో సమావేశమై తోటపల్లి నీరు విషయంపై తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల మండలాలకు సంబంధించి నీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసు కొన్నారు. కుడి ప్రధాన కాలువ గుండా ఇప్పటి వరకు గరివిడి మండలం దుమ్మెద, దేవాడ, శివరాం, మరియు చీపురుపల్లిలో శ్రీకాకుళం బ్రాంచ్ కనాల్ ద్వారా నీటి సరఫరా జరిగిందని కుడి ప్రధాన కాలువ లోని డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా జరిగిన పనిద్వారా నీటి ప్రవాహం పెరిగిందని, ఈ డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరు చేయబడిన పని దాదాపుగా పూర్తి కావచ్చిందని, దానివల్ల నీటి సరఫరా పెరిగిందని అధికారులు కిమిడికి తెలియజేశారు. ఇంతవరకు నీటి సరఫరా కానట్టి గ్రామాలకు రెండవ విడతలో నీటి సరఫరా చేసి, మొత్తం ఆయకట్టకు నీటి సరఫరా చేయమని కిమిడి కోరారు. మిగిలిన ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలిసినిదిగా కిమిడి రామ మల్లిక్ నాయుడు అధికారులను కోరారు.

## కౌన్సిలింగు ప్రక్రియతో మహిళా సంరక్షణ పోలీసులకు బదిలీలు : ఎస్పీ వకుల్ జిందల్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** జిల్లాలో వివిధ గ్రామ/వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం కౌన్సిలింగు నిర్వహించి, వారు కోరుకున్న చోటుకు బదిలీలు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారంగా వివిధ సచివాలయాల్లో పని చేసుకున్న మహిళా సంరక్షణ పోలీసులకు వారి యొక్క వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యపరమైన సమస్యలను, భాగస్వామి ఉద్యోగాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రాధాన్యత కల్పిస్తూ బదిలీలు చేపట్టారు. అంతేకాకుండా, ఈ బదిలీలలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మ్యూచువల్ బదిలీలకు కూడా జిల్లా ఎస్పీ అవకాశం కల్పించారు. కౌన్సిలింగుకు హాజరైన మహిళా సంరక్షణ పోలీసుల సీనియారిటీ ప్రాతిపదికన ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ పిలిచి, వారితో మాట్లాడి, వారి సమస్యలను విని, వాటిని పరిష్కరించే దిశగా వారు కోరుకున్న చోటుకు బదిలీ చేసారు. వివిధ సచివాలయాల్లో ఏర్పడుతున్న ఖాళీలను వివరాలను స్క్రీన్పై చూపుతూ, వారు కోరుకున్న చోటుకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బదిలీలు చేయడంతో మహిళా సంరక్షణ పోలీసుల్లో హర్షం వ్యక్తమైంది. జిల్లాలోని వివిధ సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసుల్లో వైద్య పరమైన ఇబ్బందులు, స్పౌజ్ కోటా, దివ్యాంగులకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించి, వారిని ముందుగా కౌన్సిలింగుకు పిలవడం జరిగింది. మరి కొంతమంది మహిళా సంరక్షణ పోలీసులకు రిక్వెస్టులను పరిశీలించి, వారిని కూడా వారు కోరుకున్న చోటుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బదిలీ చేస్తూ, ఉత్తర్వులు జారీ చేసారు. ఈ కౌన్సిలింగు ప్రక్రియలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, ఎస్పీ సిబల కే.కే.వి.విజయనాథ్, ఎ.వి.లీలారావు, కార్యాలయ పర్యవేక్షకులు వెంకటలక్ష్మీ, సీనియర్ సహాయకులు తేజ, ఐటి కోర్ టీం ప్రకాశం పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

## పర్యావరణ పరిరక్షణతోనే కాలుష్య నివారణ సాధ్యం

**విశాలాంధ్ర-చీపురుపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ రోజున రాష్ట్రమంతటా కూడా లిక్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రగాలి చేయడానికి ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టమని చీపురుపల్లి నియోజకవర్గ కూటమి నేతలు రౌతు కామ నాయుడు విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు అన్నారు. అందులో భాగంగా శుక్రవారం చీపురుపల్లి నియోజకవర్గం లో శాసనసభ్యుడు కిమిడి కళావెంకటరావు ఆదేశాల మేరకు చీపురుపల్లి పట్టణంలోనే స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఎంపీడీఓ, ఎమార్వో, ఎన్ డి ఏ ప్రభుత్వం జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ ఇన్చార్జి విసినిగిరి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు మాజీ ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు హారతి సాహూ సబ్బి సోనియా జనసేన జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ జనసేన శంకర్ బాల లక్షనాయుడు, ప్రభుత్వ అధికారులు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు కూటమి సభ్యులు అందరితో కలిసి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి లో మానవహారాన్ని నిర్వహించారు. స్థానిక గౌరవ ఎంపీడీవో కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరితో వనమహోత్సవ ప్రతిజ్ఞను చేయించారు .రాష్ట్ర ప్రభుత్వం పర్యా వరణం పరిరక్షణ పట్ల తీసుకున్న ఈ నిర్ణయాన్ని పట్టణంలో ప్రజలు నాయకులు అధికారులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు . పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే నినాదంతో ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించడం పట్ల ప్రజలందరూ ప్రభుత్వాన్ని అభినందించారు.

## జెఎన్‌టియు జివి లో వనమహోత్సవ కార్యక్రమం

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ విజయనగరంలో శుక్రవారం వన మహోత్సవకార్యక్రమం నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా అటవి శాఖ అధికారి ఎస్.వెంకటేష్ బొండపల్లి నర్సరీ నుండి మొక్కలను అందించారు. కార్యక్రమంలో మొక్కలను విశ్వవిద్యా లయం ఇన్చార్జి ఉప-కులపతి, రిజిస్ట్రార్, డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు కలసి మొక్కలను నాటారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయసుమ , కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి.మణికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ. శ్రీనివాసులు, డాక్టర్ . బి ధర్మారావు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్బుల్ పలకలు పడి యువకుడు మృతి

**విశాలాంధ్ర-రాజాం :** రాజాంలో విషాదం చోటు చేసుకుంది. గృహ నిర్మాణానికి సంబంధించి మార్బుల్ పలకలను లగేజ్ వ్యాన్లో తరలిస్తుండగా చీపురుపల్లి రోడ్డులో అదుపుతప్పి వాహనంలోని మార్బుల్ పలకలు అదే వాహనంలో ఉన్న నందమూడి శశి పై పడడంతో నందమూడి శశి తీవ్ర గాయాలు పాలయ్యాడు. హుటా హుటిన రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే కొండంపేట గ్రామానికి చెందిన శశి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య ఆరు నెలల పాప ఉంది.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**విశాలాంధ్ర-మెరకముడిదాం :** ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూతని అందిస్తూ పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నదే తమ సంస్థ ఉద్దేశమని ఐసిడబ్ల్యూడిఎస్ మేనేజర్ అల్లు పోలి నాయుడు అన్నారు .మంగళవారం గర్భం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో సమగ్ర శిశు మహిళ అభివృద్ధి సేవా సంస్థ (ఐసిడబ్ల్యు డి ఎస్)ఆధ్వర్యంలో సుమారు 10 డ్వాక్రా సంఘాల గ్రూపులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతోతమ సంస్థ ద్వారా నగదు రూపంలో కాకుండా వస్తు రూపంలో మహిళలకు అందజేసి వాళ్లను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం జరుగుతుందని అన్నారు.తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణతో పాటు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ కూడా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళా సంఘాలు అందరూసద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ డి.పి.ఎమ్. అల్లు నాయుడు ,డివియం శ్రీనివాసరావు, ఎం ఈ పిన్నింటి వెంకటేశు మండల డీలర్ చెల్లూరు ధనంజయ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు,గర్భాం వైస్ సర్పంచ్ తాడ్డి సత్యం నాయుడు,యువ నాయకులు సత్తారు శ్రీనివాసరావు ,తాడ్డి చందు,డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బర్మా కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

### కొట్టాం పిహెచ్‌సి యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు

**విశాలాంధ్ర-ఎస్.కోట:** ఎస్.కోట పట్టణ కేంద్రంలో బర్మా కాలనీలో మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, కొట్టం మెడికల్ ఆఫీసర్ హాజరై గ్రామము లోని ఇంటింటికి వెళ్లి లార్వా నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామస్తులకు ఈ నీటి నిల్వలు ఉండడం వలన దోమలు అందులో గుడ్లు పెట్టి దోమల సంతతిని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది. ఆ దోమలు మనకు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడు వ్యాపు వంటి వ్యాధులు వచ్చి మనిషి చనిపోయే ప్రమాదం ఉంది అందువలన మన వరిసరాలలో నీటి నిల్వలు లేకుండా టైర్లు, రుబ్బురోలు, కొబ్బరి బొండాలు, పాడైపోయిన పాత్రలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవడం మంచిది అని ఆ గ్రామస్తులకు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శంకర్ , ఎఎన్ఎం ఎటిఎస్ రాజశేఖర్, ఆశాకార్యకర్తల హాజరు కావడం జరిగింది.

## శ్రీ క్షేత్రంలో లక్ష్మీ హవనం

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు . శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు ,చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ లక్ష్మీ హవనం గావించారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ ఆలయంలో లక్ష్మీఅష్టోత్తర పారాయణ

### 108 మంది మహిళలచే లక్ష కుంకుమార్చణ

**విశాలాంధ్ర-జామి:** మండలంలోని కుమరాం (కళ్యాణ్‌నగర్)లో ఉన్న శ్రీ ఐశ్వర్యలక్ష్మీనృసింహతిరువారాధనా పీఠం లో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని లక్ష్మీఅష్టోత్తర పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన అర్చకులు కందాళ లక్ష్మీవర ప్రసాదాచార్యుల వేదమంత్రోచ్ఛరణ నడుమ 108 మంది మహిళలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 108 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీనరసింహునికి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పూజకు వచ్చిన ప్రతీ మహిళలకు లక్ష్మీనరసింహుని ప్రతిమలను, ఆలయం తరుపున ప్రత్యేక సారె రూపంలోని వివిద వస్తువులను అందజేసారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు ప్రసాద వితరణ చేపట్టారు. శ్రావణమాసంలో ఇటువంటి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు మహిళలను ఆనందం వ్యక్తం చేసారు. అలాగే మహిళలకు పూజాద్రవ్యములను, కుంకుమను ఆలయం తరుపున ఉచితంగా అందజేసారు. ఈకార్యక్రమంలో కుమరాం, మొకాసాకొత్తవలస, బలరాంపురం, భీమసింగి, అట్టాడ, జామితోపాటు పద్మనాభం మండలాలనుంచి సైతం మహిళలు హాజరై పూజలు నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీకై అర్హులు అందుబాటులో ఉండాలి

**విశాలాంధ్ర-తెర్లాం:** పెన్షన్ ఎండిఓ రామకృష్ణ మాట్లాడుతూ తెల్లవారి సరికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు దారులకు శుభవార్త అనగా శనివారం 31వ తేదీ ఆగస్టు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడు లేని విధంగా ఇంతవరకు జరిగిన విధంగా ఒకటో తేదీ కంటే ముందే పెన్షన్ ఇచ్చేటటువంటి కార్యక్రమం చేస్తున్నాం కనుక ప్రజల్లో మరంతా అవగాహన కలిగించడం అలాగే ఈ ఇన్ఫర్మేషన్ ని ప్రజలందరికీ చేరే విధంగా మీడియా ముఖ్యంగా మీరందరూ మరొకసారి దీన్ని ప్రజలకు చేరే విధంగా చేరే విధంగా మీరు చర్యలు తీసుకుంటారని అన్నారు. కనుక శనివారం ఉదయం 6 గంటల నుండి 95% ఉదయం 10 గంటల లోపే పూర్తి చేసేటటువంటి దిశలో ఉన్నామని, కనుక ప్రజలందరూ అందుబాటులో ఉండాలని మీ తరఫునుండి కూడా ఈ ఇన్ఫర్మేషన్ అందరికీ పాస్ చేస్తున్న కోరుకుంటున్నాను.

# వైభవంగా ఊరూవాడా వన మహోత్సవ కార్యక్రమం

## ఆదర్శనగర్ లో వన మహోత్సవం

**విశాలాంధ్ర-రాజాం:** వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని వనమహోత్సవ సందర్భంగా రాజాం మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు పిలుపునిచ్చారు. రాజాం టౌన్లో 17వ వార్డు ఆదర్శనగర్ గోపాలపురం వెళ్లే రోడ్డు లో శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని కమిషనర్ రామా అప్పలనాయుడు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టంకాల కన్నం నాయుడు, కార్యదర్శి శాసపు రమేష్ నాయుడు, జిల్లా పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి మరిపి జగన్ మోహన్ రావు, గంది గోపి, పింకీ గౌరీశ్వరరావు మాస్టర్, దంగుడు బియ్యపు శ్రీనివాసరావు, జరజాన నితిన్, అల్లు మాధవి, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిహెచ్ఎస్ లో వన మహోత్సవం

**విశాలాంధ్ర-ఎస్.కోట:** ఎస్.కోట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుండే మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని ప్రత్యేక అధికారి మురలీకృష్ణ విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా పర్యావరణానికి హాని కలిగించలేనటువంటి విద్యార్థులకు సహజ వ్యాయామం అయినటువంటి సైకిల్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అరుణకుమారి, మండల అభివృద్ధి అధికారి శేషుబాబు, మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావు మరియు ఎంఈఓ 2లక్ష్మి, ఈవోపిఆర్డి ఐ లక్ష్మి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో తిరుపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ సందర్భంగా సైకిల్ ర్యాలీ

**విశాలాంధ్ర-రాజాం:** విజయనగరం జిల్లా కలెక్టర్ బి.అంబేద్కర్ ఆదేశాలు మేరకు రాజాం పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి బొబ్బిలి జంక్షన్ వరకు తహసిల్దార్ వి.కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు, ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు, ఎంఈఓ ఎం.ప్రవీణ్ కుమార్, ఎంఈఓ వై.దుర్గారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, రెవెన్యూ ఆర్ఐ.సాగర్, బి.వి.అచ్యుతరావు మాస్టర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో...

**విశాలాంధ్ర-గుర్ల:** మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా వీటిని ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ వెన్ని సన్యాసినాయుడు, జడ్పిటిసి శీర అప్పలనాయుడు మొక్కలునాటారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, ప్రసాద్, ఎన్డీయే కూటమి నాయకులు కిరణ్ బాబు, మహేష్, రామనాయుడు, ఎంపీడీవో కళ్యాణి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పిఓ కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఐసిడిఎస్ :సిడిపిఓ

**విశాలాంధ్ర -గుర్ల:** మండల కేంద్రంలోని కేజీబీవీ లో ఐసిడిఎస్ సిడిపిఓ ఆరుద్ర శుక్రవారం మొక్కలు నాటారు వన మహోత్సవంలో భాగంగా వీటిని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ఎస్సై పి. నారాయణరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జానకి, సూపర్వైజర్ రాధిక తదితరులు నాటారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

**విశాలాంధ్ర- మెరక ముడిదాం:** మండల కేంద్రంలో ఎస్సీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అన్ని శాఖలు అధికారులు భాగస్వాములై వన మహోత్సవం కార్య క్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 50 మొక్కలును నాటటం జరిగింది.వన మహోత్సవం కార్యక్రమంను స్థానిక సర్పంచ్ బోనెల కన్నమ్మ మొక్క నాటి ప్రారంభించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ప్రతిజ్ఞ చేశారు.అలాగే గర్భాం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ,ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మండల విద్యా శాఖధికారి ఎం చంద్రశేఖర్, గర్భాం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహం వద్ద వార్డెన్ వెంకటరావు మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.వన మహోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, ఈఓపిఆర్డీ పుష్పారావు, విద్యా శాఖాధికారులు చంద్రశేఖర్, ధర్మ శ్రీను, ఉపాధి హామీ పథకం ఏపీఓ నరేంద్ర కుమార్, ఫారెస్టు అధికారులు,టిడిపి నాయకులు టి శ్రీధర్, ఉపాధ్యాయులు, అన్ని శాఖలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**తెర్లాం:** మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో దాదాపుగా 1250 మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నందిగామలో పాల్గొనడం గున్నారు వీరితోపాటు ఎండిఓ ఎస్ రామకృష్ణ కార్యక్రమం లో నందిగామలో సచివాలయం దగ్గర అంగన్వాడి సెంటర్ దగ్గర అలాగే కోనేరు చెరువు గట్టు పైన మొక్కలు నాటడం జరిగింది నాటుతూ ప్రజలతో హరిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణం చేయాలని ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది అలాగే గంగన్నపాడులో జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలాగే సర్పంచ్ సభ్యులు అలాగే నాయకులు అలాగే ఏపీఓ సుశీల అలాగే ఈసీ సిబ్బంది అలాగే సచివాలయం సిబ్బంది అందరు కూడా పాల్గొని ఎంతో పండగ వాతావరణం లో ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారం...

### స్పెషలాఫీసర్ ప్రమీల గాంధీ

**మెంటాడ:** చెట్లను ఎక్కువగా పెంచడం ద్వారా అడవులను పరిరక్షించుకొనుట ద్వారా సకాలంలో వర్షాలు పడతాయని రుతువులు సక్రమంగా వస్తాయని తద్వారా వ్యవసాయం దిగుబడులు ప్రజారోగ్యం మెరుగుపడుతుందని మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం శుక్రవారం మండలంలో జి టి పేట, పిట్టాడ గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీల గాంధీ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యానికి మొక్కలను విరివిగా పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, మాజీ వైస్ సర్పంచ్ చౌక్కాకు సన్యాసినాయుడు, కొరుపిల్లి అప్పల రాజు, వడ్డీ సతీష్, తాతాసాహెబ్, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఏపీఓ చిన్నపియ్య , ఎం ఈ ఓ వర్మ, ఫారెస్ట్ అధికారి సమత సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ..పర్యావరణాన్ని కాపాడుకుందాం

**రామభద్రపురం :** పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రజలదేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సచివాలయం 2 వద్ద ఆయన మొక్కలు నాటారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ లక్ష్మణరావు, ఎంపీడీవో ర మ మని మొక్కలు నాటారు. అలాగే కొట్టక్కి లో జడ్పిటిసి సరస్వతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నిమ్మకాయలతో ప్రత్యేక అలంకరణ

**విశాలాంధ్ర-చీపురుపల్లి :** విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం గ్రామంనందు వేంచేసి యున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు శ్రావణ మాస ఉత్సవాలలో భాగముగా నాలుగవ శుక్రవారం సందర్భముగా నిమ్మకాయలతో అమ్మవారిని సౌభాగ్యమానంగా ప్రత్యేక అలంకరణచేశారు. శుక్రవారం ఉదయం పట్టణంలో గల మహిళలు అత్యంత వైభవపేతంగా భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు చేశారు. నాలుగవ శ్రావణమాస శుక్రవారం పూజలతో ఆలయం శోభాయమానంగా వికసించింది. పూజలు చేసిన భక్తులతో ఆలయం ప్రాంగణం కటకటలాడింది.

## పేదల ఆకలి తీర్చడానికి కృషి : ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చుదానికి అడుగులు వేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. మున్సిపాలిటీ 16వ వార్డు పరిధి గాంధీపార్కు దగ్గర్లో ఏర్పాటవుతున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను స్థానిక వార్డు ఇన్‌చార్జి నాగరాజ్ పాత్రో, ఇతర పార్టీ క్యేడర్‌తో కలిసి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు అన్నార్తుల ఆకలి తీర్చుదానికి ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం సహాయం కూడా అవసరమని అన్నారు. ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందికి జానకిరావు, టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బత్తిన క్రిష్ణయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-చీపురుపల్లి ఆగస్టు 30. చీపురుపల్లి పట్టణ శివారులోని ఆర్డిఓ ఆఫీస్ సమీపంలో శుక్రవారం నాడు గుర్తు తెలియని ఓ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. స్థానిక పశు వుల కాపరులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు సిబ్బందితో సంఘటన సలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల విజయరాంపురం బౌండరీలో మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్సై వివరించారు. స్థానిక వీఆర్వో సమాచారం మేరకు పసుపు తెలుపు చారలు గల టీ షర్టు, నలుపు రంగు జీన్ ప్యాంటు కలిగి సుమారు 35 సంవత్సరాల వయసు గల మృతదేహం పోల్చుకోలేని స్థితిలో కుళ్ళి పోయిందని ఎస్ఐ వివరించారు. కొండ ప్రాంతం కావడంతో జంతువులు కూడా మృతదేహాన్ని పీక్కొని తిన్నట్లు ఆనవాలు ఉన్నాయి అన్నారు. శరీరం పూర్తిగా కూలిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతయాన్ని గుర్తించమన్నారు. మృతదేహం ఉన్న ప్రాంతంలో ఒక సెల్ఫోన్ లభించిందని దీని ఆధారంగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

## సమాజం కోసం చేసే ప్రతి కార్యక్రమానికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం :గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమాజ హితం కోసం చేసే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం గురజాడ కళాభారతి ఆవరణలో ప్రబోధ సేవా సమితి , ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో గురాన అయ్యలు పాల్గొన్నారు. శ్రీకృష్ణపరమాత్మ విగ్రహాన్ని దర్శించి, పూజలు చేశారు. నిర్వాహకులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, త్రైత సిద్ధాంత భగవద్గీత అందజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ శ్రీకృష్ణతత్త్వం.. మానవాళికి విజయమంత్రమన్నారు. ద్వాపర యుగం నుంచి నేటి కలికాలం వరకు పూజలందుకుంటున్న శ్రీకృష్ణుడి బోధనలు అందరికి అనుసరణీయం అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం చేసే ప్రతి పనికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

## మొక్కల్ని నాటుదాం...పర్యావరణానికి ఊపిరి పోద్దాం

### కిమిడి రామ మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-గరివిడి : మొక్కల్ని నాటి, పర్యావరణానికి ఊపిరి పోసి, కాలుష్యాన్ని తరిమికొట్టి, మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని టిడిపి యువనాయకులు,రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. గరివిడి మండలం గొట్టినంది గ్రామంలో ఆయన శుక్రవారం ఉదయం మనం-వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ - ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు మహాకూటమి ప్రభుత్వం మనం-వనం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. - పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. - నేడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. కాలుష్య నివారణకు మహాకూటమి ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో,గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని..వాటిని నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### పురవీధుల్లో ఊరేగింపుగా శ్రీకృష్ణ పరమాత్మ ప్రతిమ..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధసేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక, విజయనగరం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ముగింపు ఉత్సవాలు ముగిశాయి.. ఈనెల 26న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురజాడ కళాభారతి ఆడిటోరియంలో ఐదు రోజులు శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు జరిగాయి.. ముగింపు ఉత్సవాలకు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అతిథి గజపతిరాజు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి పల్లకి ఊరేగింపు ను ప్రారంభించారు.. ముందుగా ఆమె సమితి అధ్యక్షుడు వానపల్లి శంకర్రావు తో కలిసి శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు. శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీత విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. అప్పుడే దేవుడు తెలిపిన ధర్మాలకు అర్థం ఉంటుందన్నారు.. అనంతరం వేదిక నుంచి సింహాచలం మేడ, కోట,మూడు లాంతర్లు,ఎంజీ రోడ్డు, కనక్య పరమేశ్వరి గుడి,హుకుంపేట, కొత్తపేట నీళ్ల ట్యాంకు మీదుగా ఊరేగింపు జరిగి చివరకు వేదిక వద్దకు చేరుకుంది.. ఈ ఊరేగింపులో చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారులతో అలరించారు. దీంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.. ..దారి పొడుగునా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అవనాపు విజయ్, ఐవీపీ రాజు, గురాన అయ్యలు , ముద్దాడ మధు, అప్పలనాయుడు, సమితి సభ్యులు సి వి ఎస్ నాయుడు, ఆదినారాయణ, వంశీ, రాజేష్, సూరిబాబు, రాజప్పుడు, దుర్గారావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 సిపిఎస్ వ్యతిరేక దినం పాటించండి... ఏపీటీఎఫ్

### - పాత తాలూకా కేంద్రాలలో నిరసనకు ఏపిటిఎఫ్ పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సెప్టెంబర్ 1వ తేదీ సిపిఎస్ వ్యతిరేక దినంగా పాటించాలని, పాత తాలూకా కేంద్రాల వద్ద నిరసన ప్రదర్శనలు జరపాలని ఏపిటిఎఫ్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏపిటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పేర్లతో ఉద్యోగులను ప్రభుత్వాలు వంచిస్తున్నాయని, ఉద్యోగుల నుంచి ఎటువంటి కంట్రిబ్యూషన్ వసూలు చేయని పాత పెన్షన్ విధానాన్ని అంగీకరిస్తామని ప్రకటనలో తెలిపారు. సిపిఎస్ పద్ధతులు అన్ని కార్పొరేట్లను బాగు చేసే విధంగా ఉన్నాయని, ఉద్యోగులకు ఏ విధంగాను క్షేమదాయకం కాదని తెలిపారు. ఈ మేరకు సెప్టెంబరు ఒకటవ తేదీన ఉద్యోగులకు చీకటి దినం కావున, పాత తాలూకా కేంద్రాలలో సిపిఎస్ కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరపాలని, ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : శుక్రవారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖు స్థాపనల్లో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులతో కలిసి 2 మంచినీటి ట్యాంకర్ల ప్రారంభోత్సవ పూజ జరిపారు. అనంతరం ట్రాక్టరు నడిపి అందర్నీ ముందుకు కదిలించారు. అనంతరం 4వ వార్డులో కౌన్సిలర్ గేదెల శేఖర్‌తో కలిసి 10లక్షలతో సి.సి డ్రెయిన్, గిలాయి వీధి జంక్షన్ వరకూ రోడ్డు, మరో 6 లక్షలతో ప్రశాంతినగర్ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేసారు. ఆయా పనుల గుత్తేదారులతో మాట్లాడుతు పనులు నాణ్యవంతంగా చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో తహశిల్దార్ ఎన్. వెంకట్రావు, మున్సిపల్ వైస్ ఛెయిర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, ఉపాధ్యక్షులు నాగరాజ్ పాత్రో, బి.జె.పి ఇన్‌చార్జి బుద్దాల నిర్మల, జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బత్తిన క్రిష్ణయ్య, ఎమ్డీ జిలానీ, కొండా శంకర్, కాళ్ళ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు సులభతరం

### ఎస్పీ వకుల్ జిందల్

$Xæý²+ç<óŠ-$ÈjáTq>·sÁ+ {…H:

వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానంను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చి, సులభతరం చేసిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనంలకు మీ సేవలో చలానా రుసుంను చెల్లించి, నిరభ్యంతర పత్రం, క్యూఆర్ కోడ్ ను పొందవచ్చునన్నారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలిచివారు ఈ సింగిల్ విండో విధానంలో వివరాలను పూర్తి చేసి, మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని, అనుమతులను, క్యూఆర్ కోడ్ ను లేమినేషను చేసి, ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని కోరారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు పొందగోరేవారు ముందుగా https://ganeshutsav.అప్ నేవిగేట్ అయ్యి, న్యూ అప్లికేషను మీద క్లిక్ చేసి, దరఖాస్తు చేస్తున్న వ్యక్తి ఫోను నంబరును ఎంటర్ చేస్తే, ఓ.టి.పి. వస్తుందని, ఓ.టి.పి. నంబరు ఎంటర్ చేసిన తరువాత, మొబైల్ నంబరు వెరిఫికేషను పూర్తయి, దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందన్నారు. దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుని పేరు, ఈ మెయిల్ అడ్రసు, చిరునామ, అసోసియేషను పేరు,గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న స్థలం, చిరునామా వివరాలు, ఏ సబ్ డివిజను, ఏ పోలీసు స్టేషను పరిధిలోకి సదరు ఉత్సవాలు నిర్వహించే స్థలం వస్తున్నది అన్న విషయాలను, గణేష్ విగ్రహం ఎత్తు, గణేష్ మండపం ఎత్తు వివరాలను పూర్తి చేయాలన్నారు. తదనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు పేర్లు, వారి ఫోను నంబర్లును, గణేష్ నిమజ్జనం నిర్వహించే తేది, సమయం, నిమజ్జనంలో వినియోగించే వాహన వివరాలను నమోదు చేయాలన్నారు. వివరాలను నమోదు చేసిన తరువాత సంబంధిత అధికారులు ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించేందుకు వచ్చే తేది, సమయం షెడ్యూలు ద్వారా తెలియజేస్తారని, ఆన్లైనులో సూచించిన మొత్తాన్ని మీసేవలో చలాన కట్టి, https://ganeshutsav.net/application Status నేవిగేట్ అయి, దరఖాస్తుదారుని ఫోను నంబరు ఎంటర్ చేసినట్లయితే అనుమతులు మంజూరు చేస్తూ నిరభ్యంతర పత్రం, పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్లోడు అవుతుం దన్నారు. డౌన్లోడు చేసుకున్న'నో అబ్జక్షన్ సర్టిఫికేటు' (ఎన్.ఓ.సి) మరియు పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ ను లేమినేషను చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని ఉత్సవ నిర్వాహకులను జిల్లాఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

## రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో ఆదిభట్ల నారాయణ దాసు 160వ జయంతి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : స్థానిక కొత్తగ్రహారంలో గల రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీలో హరికథ పితామహులు, మహారాజ సంగీత కళాశాల ప్రథమ అధ్యక్షులు ఆటపాటల మేటి అజ్జాడ ఆదిభట్ల న్యాయణదాసు 160వ జయంతి మ్యూజిక్ అకాడమీ లో భక్తిశ్రద్ధలతో జరిగింది. రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, నారాయణ దాసుల చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకను ప్రారంభించారు. హరికథ అధ్యాపకురాలు కాళ్ళ నిర్మల భాగవతారిణి నారాయణ దాసుల గూర్చి విద్యార్థులకు తెలియజేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి మాట్లాడుతూ ఎక్కడా లేని హరికథ విభాగం ఈ మ్యూజిక్ అకాడమీ లోనే ఉందని కావున దీనిని అందరూ ప్రచారం చేసి హరికథను, దాసు యొక్క ఖ్యాతిని తరువాత తరానికి అందజేయవలసిన భాధ్యత ప్రస్తుతం అందరిపైనా ఉందని, హరికథ నేర్చుకోవాలనే కుతూహలం ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికి రోటరీ క్లబ్ రొటీరియన్లు వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి హరికథను ప్రోత్సహిస్తారని తెలిపారు. జయంతి సందర్భంగా విద్యార్థులకు నారాయణ దాస విరచిత కీర్తనను నేర్పించారు. అధ్యాపకులు రవికుమార్, వంశీకృష్ణ, శారద, నిర్మల, భానుహర్ష, మహేశ్వర రావు, బాలాజిస్వామి, శిరీష, విద్యార్థులు, తల్లితండ్రులు, దాసుగారి అభిమానులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: భైరిపురం ఫీడర్లో జల్లుపుట్టగ వద్ద ఏబీ స్విచ్ ఎరెక్షన్ కొరకు,డ్యామేజ్ కేబుల్ మార్పు నిమితం శనివారం ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకు డీజీ పుట్టుగ, నెలవంక పంచాయతీల్లోని గ్రామాలకు మరియు వ్యవసాయ సర్వీసులకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగునని పలాస విద్యుత్తు శాఖ ఈఈ యోగేశ్వరరావు, కవిటి ఏఈ నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## స్పీడ్ బ్రేకర్స్ వేయరూ...

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: గతంలో వేసిన స్పీడ్ బ్రేకర్స్ ఊడిపోయినందున పాదాచారులు స్కూళ్ళకి సైకిళ్లపై వెళ్లే విద్యార్థులు అతివేగంతో వస్తున్న వాహనాల వలన ఇబ్బందులు పడుతున్నారు. కిమ్స్ హాస్పిటల్ రోడ్ లో ఉన్న పీ.ఎన్ కాలనీ నుండి భైరవానిపేట కి వెళ్లే జంక్షన్ చాలా రద్దీగా ఉండే రోడ్డు అయినందున అతివేగంతో వస్తున్న వాహనాల వలన యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఈ జంక్షన్లో ఇరువైపులా స్పీడ్ బ్రేకర్స్ అమర్చాలని కోరుతున్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి

విశాలాంధ్ర-పొందూరు: మండలంలో అన్ని పంచాయతీలలో శనివారం జరగనున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల టీడీపీ అధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్ కోరారు. సెప్టెంబరు 1 ఆదివారం కావడంతో ఆగస్టు 31 నే పింఛను దారులకు పింఛను అందించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉదయం 6 గంటలకు నాయకులు సచివాల య సిబ్బందితో కలిసి 100 శాతం పింఛన్లు పంపిణీ జరిగేలా చూడాలని కోరారు.

## ఉపాధి అక్రమార్కులపై చర్యలు షురూ...

### - సైలాడ ఎఫ్ ఎ అవుట్ - పెండింగ్లో కొత్తవలస తోటాడ

విశాలాంధ్ర-ఆమదాలవలస: గ్రామీణ ప్రాంత ప్రజలకు వలసల నివారణ చేసేందుకు ఉపాధి కల్పనలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులను మంజూరు చేసి సాగునీటి చెరువులో కాలువలు బాగు చేసి గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా పథకాన్ని ప్రభుత్వ అమలు చేసింది. ఎంతో శక్తితో పథకం అమలు చేసినప్పటికీ కొందరు అక్రమార్కులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించి నిధులను దోచుకున్నారన్న విమర్శలు వచ్చాయి. సైలాడ ఫీల్డ్ అసిస్టెంట్ 80 లక్షలు వరకు వేతన దారుల కష్టాలతో పాటు ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారన్న అభియోగంపై ఆగస్టు మొ దటి వారంలో విచారణ జరిపారు. విచార ణలో 80శాతం అంశాలు వేతన దారుడు విచారణ అధికారులు ముందు వెల్లడించారు. దీంతో అతను వద్ద ఉన్న రికార్డులు అందించాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక ఈసీ నోటీసులు జారీ చేయవలసి ఉండగా నోటీస్ జారీలో జాప్యం చేశారు. ఫిర్యాదులు నిలదీయడంతో అధికారులు నోటి సమస్యను బయటపడింది. అదరా బాదరగా నోటీస్ అందించి ఈసీ చేతులు దులుపుకున్నారు. అప్పటికే మరి కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న అక్రమాలపై ఫిర్యాదులు రావడంతో స్పందించిన అధికారులు సైలాడ ఫీల్డ్ అసిస్టెంట్ ను తొల గించారు. అలాగే కొత్తవలస తోటాడ ఫీల్డ్ అసిస్టెంట్ లపై విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదించారు. ఇది ఇలా ఉండగా వేదనదారులు శ్రమ దోపిడి తో పాటు ప్రభు త్వ ధనాన్ని దోచుకున్న వారిపై సస్పెన్షన్ వేటు చాలదని దోచుకున్న మొత్తాన్ని రికవరీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది. అయితే విచారణ సమయంలో దోచుకున్న మొత్తం లో అందరికీ వాటాలు ఉన్నాయన్న విమర్శలు రావడంతో అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసి చేతులుదులు పేసుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తోటాడ ఫీల్డ్ అసిస్టెంట్ నాలుగు ఐదు ఆరు నెలల్లో పనులు జరగకుండానే జరిగినట్టు మస్తర్లు వేసుకుని దోచుకున్నారని ఆరోపణ పై విచారణ చేపట్టిన అధికారులు ఆ సమయ ములో టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ, ఏపీవోలను బాధ్యులను చేయవలసి ఉండగా తూతూ మంత్ర విచారణతో మమా అనిపించారు. ఇది ఇలా ఉండగా కొత్తవలస ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త తరహా వివాదానికి తరలించారు. తప్పుడు మస్తర్ లతోపాటు తన ఇష్టాను సారం జాబు కార్డులు తయారుచేసి దోచు కున్నారని, విద్యార్హతలు ధ్రువీకరణ తప్పుడు పత్రాలు అందించి మోసగించాలన్న ఆరోప ణపై విచారణ చేశారు. విచారణ సమయం లో ఫిర్యాదుదారులు సమాచా రాన్ని ధ్రువీకరించినప్పటికీ ఉపాధి హామీ పథకం అధికారుల కను సన్నులలోనే దిగువ స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై ఫిర్యాదుదారులు ఇచ్చిన అంశాలను ఉన్నతాధికారులకు విచారణ అధికారులు నివేదించాల్సి ఉంది.

## మహిళల్లో పెరిగిన చైతన్యం

### - జనసేనకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్

### - శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళల్లో ఎంతో చైతన్యం పెరిగిందని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఉన్న డాక్టర్ దానేటి శ్రీధర్ ఆసుపత్రిలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని 200 మంది మహిళలకు చీరలు, గాజులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారని, ఆయన స్ఫూర్తితో చీరలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. మహిళ సంతోషంగా ఉన్న చోట ఆ సమాజం ఆనందంగా ఉంటుందన్నారు. మహిళల ఆత్మీయత, ఆదరణ అనురాగాలకు ప్రతీ రూపాలని చెప్పారు. మహిళ ఓ వ్యవస్థలో ఉన్న ఆ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సాక్ష్యాత్తు మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవభావం ఉండాలన్నారు. మహిళల పట్ల హింసాత్మక ధోరణులు పెరుగుతున్నాయని, అలాంటి జరగకుండా చిన్నతనం నుంచే పిల్లలకు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలతతో పాటు ఆసుపత్రి సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలి"

### ఆర్డీవో కే సుదర్శన్ దొర

విశాలాంధ్ర-టెక్కలి: స్కానింగ్ సెంటర్ ల పై ప్రత్యేక నిఘా పెట్టాలని ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ కె సుదర్శన్ దొర అన్నారు. ఈ సందర్భంగా టెక్కలి డివిజన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పీసీపీయన్డీటీ యాక్టు కమిటీ సభ్యులతో అడ్వయిజరీ సమావేశం నిర్వహించారు. అనంతరం, ఆయన డివిజన్లో ఉన్న స్కానింగ్ సెంటర్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉన్న స్కానింగ్ సెంటర్లను సూపర్వైజర్ లు తనిఖీలు చేయాలని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. గ్రామస్థాయిలో ఐసిడిఎస్ విభాగంలో తక్కువ లింగ నిష్పత్తి ఉన్న మండలాలలో అవగాహన కార్యక్రమాలు జరిపించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఈ సమావేశంలో పలువురు వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ ధనలక్ష్మి , న్యాయవాదులు వివేకనంద, ఐసీడీఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 117 జీవోను వెంటనే రద్దు చెయ్యాలి

విశాలాంధ్ర-టెక్కలి: 117 జీవోను వెంటనే రద్దు చేయాలని జిల్లా సహాధ్యక్షులు కే దాలయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం ఉపాధ్యాయులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన యుపిఎస్ పెన్షన్ స్కీమ్ అమలు చేయడం జరిగిందనీ, దీనికి వ్యతిరేకంగా ఈ పథకాన్ని నిరసిస్తూ స్థానిక ఇందిరాగాంధీ కూడలిలో నిరసన చేపట్టారు. అనంతరం, స్థానిక తహసిల్దార్ దిలీప్ చక్రవర్తికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుపిఎస్, సిపిఎస్, జిపిఎస్ లాంటి పథకాల వలన ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు జరగదని, ప్రభుత్వాలు వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తున్న 117 జీవోను వెంటనే రద్దుచేసి 1 నుండి 5 తరగతులు ఒకే పాఠశాలలో ఉండునట్లు చేయాలని, అదేవిధంగా ఉన్నత పాఠశాలలో సమానంతర మీడియం లు నిర్వహించాలని కోరారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను ముందుగా మండల స్థాయిలో పూర్తిస్థాయిలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కే దాలయ్య టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి అధ్యక్ష కార్యదర్శులు టీ వైకుంఠరావు, పి గణపతిరావు, వై గణపతి రావు, కే కుమారస్వామి, డి గణపతిరావు, సీనియర్ కార్యకర్త ధర్మారావు, ట్రెజరర్ ఆర్ విజయ్ కుమార్, డి పాపారావు, అలీ అబ్బాస్, యన్ కృష్ణారావు, పీ ఈశ్వరరావు, బి అరుణ కుమార్, టీ అప్పలస్వామి, ఎస్ శివకుమార్, పీ రుషి, ఎస్ రాజా, బి నారాయణరావు, బి చిన్నవాడు, పి ఫల్గుణరావు, నీలకంఠ పాత్రో, బి లోకనాథం, విమలధిత్యుడు, జి మోహనరావు, టీ నారాయణరెడ్డి, ఎల్ నరేష్, బి శ్రీనివాసరావు, జె శ్రీనివాసరావు ఎస్ కృష్ణారావు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెల ముందు రోజే పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-పోలాకి: రేపు సెప్టెంబర్ 1 ఆదివారం సెలవు దినం సందర్భంగా నేడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం వర్గాలు తెలిపాయి. శనివారం ఉదయం ఏడు గంటలకు నరసన్నపేట మండలం 7:30 గంటలకు పోలాకి మండలం కుసుమపాలవలస గ్రామంలో పెన్షన్ల పంపిణీ చేయగా అనంతరం జలుమూరు మండలం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి పాల్గొననున్నట్లు తెలిపాయి.